# 9

# "చిన్ని చేతుల్లారా, మీరు చేస్తున్న దాని విషయమై జాగ్రత్తగా నుండండి!"

## (ఎఫెసీయులకు 5:15-21)

చిన్న పిల్లల బైబిలు తరగతుల్లో నేర్పించబడిన ఒక పాట వ్యక్తిగత ప్రభావం వలని ప్రాధాన్యతను చెప్తుంది. మనం ఏం చేస్తున్నాం, చూస్తున్నాం, ఏమంటున్నామో దానికి ప్రతిఫలం ఉంటుందని చిన్న హృదయాలకు బోధిస్తుంది. తన ప్రభావం ఎంత ప్రాధాన్యమైనదో ఇక్కడ చిన్న పిల్లాడు నేర్చుకున్నాడు. ఆ పాటలోని పదాలు ఇలా ఉన్నాయి:

> చిన్ని కళ్ళు, మీరు ఏం చూస్తున్నారో జాగ్రత్త ...
> చిన్ని చెవుల్లారా, మీరు ఏం వింటున్నారో జాగ్రత్త ...
> చిన్ని నాలుక, నీవు ఏం అంటున్నావో జాగ్రత్త ...
> చిన్ని చేతుల్లారా, మీరు ఏం చేస్తున్నారో జాగ్రత్త ...
> చిన్ని పాదాల్లారా, మీరు ఎక్కడకు వెళ్తున్నారో జాగ్రత్త ...

ఈ పాటలోని ప్రతి లైను తర్వాత మిగతా వారు కోరస్‌గా ఇలా పాడుతారు, "ఎందుకంటే తండ్రి పై నుండి క్రిందకు ప్రేమతో చూస్తున్నాడు. మరి జాగ్రత్త ..." పాట ముగింపులో అప్పటి వరకు చెప్పిన వాటన్నిటిని చేస్తారు: "చిన్ని కళ్ళు, చిన్ని చెవుల్లారా, చిన్ని నాలుక, చిన్ని చేతుల్లారా, చిన్ని పాదాల్లారా జాగ్రత్త. ఎందుకంటే తండ్రి పైనుండి క్రిందకు ప్రేమతో చూస్తున్నాడు, మరి జాగ్రత్త ..."

క్రైస్తవుడవడం ద్వారా సమాజానికి భిన్నమైన జీవన విధానాన్ని మీరు ఎన్నుకున్నారు. మీరు "పరిశుద్ధులు" (చూడండి 5:3). అంటే మీరింక అనైతిక పనులు, ప్రవర్తన, ప్రజలతో నుండకూడదు. క్రైస్తవుడు తన ప్రభావ విషయంలో రాజీ పడకూడదు కాబట్టి అతడు ఊరికి దూరంగా, ఒంటరిగా, చినిగిన దుస్తులతో జీవించాలని కాదు. క్రైస్తవుడు కొన్ని రకాల జీవన విధానాలను విడిచిపెట్టినా, అతడు మిగతా వారికి భిన్నంగా శ్రేష్ఠమైన వాటిని అనుభవిస్తూ ఎంతో శ్రేష్ఠంగా జీవితాన్ని ఆశ్వాదించవచ్చని ఎఫెసీయులకు 5:15-21లో పౌలు వివరిస్తున్నాడు. క్రైస్తవునిగా జీవించడం అనేది సాహసకార్యం.

క్రైస్తవుని మంచి ప్రభావం లోకంలో వారి కంటే భిన్నమైనది. ఈ వ్యత్యాసం 5:15-21లో కనబడుతుంది. చిన్న పిల్లాడికి ఏం చూడాలి, ఏం చేయాలి, ఎక్కడకు వెళ్ళాలి, ఎలా ఉండాలి అని చెప్పినట్లే, క్రైస్తవుడు కూడా తన ప్రభావ విషయంలో రాజీపడకూడదని బోధింపబడుతున్నాడు.

### "మీరు ఎలా నడుస్తున్నారో జాగ్రత్త" (5:15)

మీ ప్రభావాన్ని కాపాడుకోవడంలో మొదటి మెట్టు "జాగ్రత్తగా నుండడం," ప్రతి మెట్టును

జాగ్రత్తగా చూడడం. "జాగ్రత్తగా నుండుటకు" వాడబడిన గ్రీకు పదం మనం సరిగా నడవాలి అన్న అర్థాన్నిస్తుంది. అవివేకులు ఆలోచించకుండా నడుస్తారు. వారు వెళ్ళే స్థలాలు, చేసే పనులు వారి ప్రభావాన్ని పాడు చేస్తుంటాయి. వారి పేరు ప్రతిష్ఠ అంతా పోయినా తరువాత, "అలా అవుతుందని నేను ఆలోచించలేదు" అని అంటారు.

క్రైస్తవుడు తన ప్రభావాన్ని చెరిపేసే ప్రాంతాలకు, ప్రవర్తనకు దూరంగా ఉండాలి. క్రైస్తవులకు తగని పని చేస్తున్న కొడుకును చూసి తండ్రి "కుమారుడా" ఆ పని చేస్తూ ఏం చేస్తున్నావు?" అని అడిగాడు. కుమారుడుకు ఏ ఆలోచనాలేదు, అతడు అవివేకంగా నడుస్తున్నాడు.

వాక్యం చేత వెలిగింపబడిన క్రైస్తవునికి మంచి నిర్ణయాలు తీసుకునే జ్ఞానం ఉంటుంది. క్రైస్తవులకు తగని పనికి మిమ్మల్ని మీ స్నేహితుల్ని ఆహ్వానించినప్పుడు దాన్ని చేయకూడదని దేవుని జ్ఞానం మిమ్మల్ని హెచ్చరిస్తుంది. మీరు ఎంచుకున్న ప్రజలు, పనులు మీకు మంచి పేరును తెస్తాయా లేక చెడగొడతాయా అన్నది వాక్యపు జ్ఞానంతో నిర్ణయించుకోవాలి (చూడండి 1 థెస్సలొనీకయులకు 5:21, 22). మీ పనులను నియంత్రించేందుకు వాక్యమును వాడుకోవడంతో మీ ప్రభావాన్ని మీరు కాపాడుకుంటారు. అలాగే తృప్తిగానుంటారు (1 థెస్సలొనీకయులకు 5:23). అంటే మీ జీవితంలోని నిర్ణయాలకు వాక్యం సహాయం తీసుకుంటే, మీ పేరు పరిశుద్ధంగానే ఉంటుంది. వాక్యాన్ని అనుసరించడం ద్వారా మీరు పరిశుద్ధులుగా ప్రవర్తిస్తారు.

మీరిప్పుడు క్రైస్తవులు కాబట్టి, మీరు ఏం చేస్తున్నా, ఎలా జీవిస్తున్నా, మీరు మాట్లాడే విధానం, స్నేహితుల ఎంపిక వంటి వాటిలో జ్ఞానాన్ని ఉపయోగించడం నేర్చుకోవాలి. జీవితంలోని ప్రతి అడుగులోను జ్ఞానయుక్తంగా ఉండాలి. మీ జీవితం వాక్యం చేత నడిపించబడాలి (గలతీయులకు 5:16; ఎఫెసీయులకు 4:1; 1 యోహాను 1:7).

### "సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనుడి" (5:16)

5:15లోని జ్ఞానయుక్తమైన, జాగ్రత్త నడక అసాధ్యంగా అన్పిస్తుంది. క్రైస్తవుడు అలా ఎలా జీవించగలడు? కొంతమంది తమ ముందున్న జీవితాన్ని నిరాశతో చూసి తమకు తామే విరమించుకొని "అంత కాలం జాగ్రత్తగా జీవించడం అసాధ్యం. నేనెలా చేయగలను" అని అంటుంటారు. జ్ఞానుల్లా జీవించలేక అనేకమంది విరమించుకుంటుంటారు.

పరిశుద్ధునిగా జీవించడంలోను కష్టసాధ్యత 16వ వచనములో చెప్పబడింది. ఇది ఆచరణాత్మక వచనం జ్ఞానయుక్త నిర్ణయాలు తీసుకుంటూ జీవించడం గురించి చెప్తుంది. జీవిత సంఘటనల్లో పరిశుద్ధంగా జీవించడం గురించి పౌలు చెప్తున్నాడు కానీ సంవత్సరాల గురించి కాదు. క్రైస్తవుడు ప్రతి సందర్భంలోనూ వెలుగు పిల్లలుగా నడిచి నిర్ణయం తీసుకోవాలి. మీ జీవితాన్నంతటిని చూచి "అంతా వ్యర్థమే" అని నిరాశగా అనవచ్చు. కానీ జీవితంలోని కొన్ని క్షణాలను చూడమని పౌలు కోరుతున్నాడు. ఇరవై ముప్పై ఏండ్ల కాలంలో అసాధ్యంగా అనిపించింది. ఒక్క క్షణములో సాధ్యముగా అన్పించవచ్చు. మీరు దీన్ని ఎదుర్కొంటున్నా గాని వెలుగులో దేవుని పిల్లలుగా నడవండి.

సాధ్యమైనంతగా సమయాన్ని సద్వినియోగము చేసుకుంటూ జ్ఞానంతో జీవిస్తుంటే మీరు పరిశుద్ధ జీవితాన్ని జీవిస్తునట్లే! వెలుగులో నడిచేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం

చేసుకోండి.

"సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం" అనే పదం ఆసక్తి కర దృశ్యాన్ని ఇస్తుంది. ఈ మాట, మరొకరికి సంబంధించిన దాన్ని కొనుక్కోవడం అను అర్థాన్నిస్తుంది. మార్కెట్‌లో అమ్మకదారుల వద్దనుండి ఏవో వస్తువులను కొనుక్కుంటారు, మీ జీవితంలోని క్షణాలను ఈ మార్కెట్ అలంకారముతో వివరిస్తున్నాడు. పౌలు మీరు లోకములో జీవిస్తుండగా, మీ జీవితములోని క్షణాలు దుష్టుని ఆధీనములో ఉన్నాయి. మీరు వాటిని అక్కడ్నుంచి విడిపించుకొని వాటిని జాగ్రత్తగా వాడుకోవాలి. మీ సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటారు? క్రైస్తవునిగా మీ జీవిత క్షణాలను మీ కోసం గాకుండా దేవుని కోసం మీరు వాటిని వాడాలి (గలతీయులకు 2:20). ప్రతి క్షణాన్ని వెలుగులో నడుస్తూ సద్వినియోగం చేస్తే మీ ప్రభావం ఉన్నతంగా ఉంటుంది.

## "దేవుని చిత్తమును గ్రహించండి" (5:17)

క్రైస్తవునికున్న జ్ఞానమును గురించి మరోసారి 17వ వచనములో చూస్తున్నాము, ఇక్కడ అవివేకులు అన్న పదం నెమ్మదిగా ఆలోచించు వానిని సూచిస్తుంది. ఇటువంటి వ్యక్తి ఒక సందర్భములో తర్కించలేక సరైన నిర్ణయం తీసుకోలేడు. క్రైస్తవుడు అవివేకి కాదు. ఎందుకంటే అతడు దేవుని చిత్తమును గ్రహించగలడు.

ప్రభువు యొక్క మొట్టమొదట ప్రాధాన్యత తన తండ్రి చిత్తాన్ని నెరవేర్చడం (లూకా 2:49). ఇది క్రైస్తవుని ప్రాధాన్యతగా ఉండాలి. దేవుని చిత్తాన్ని గ్రహించి దానిని అనుసరించాలి. "గ్రహించడం" అన్న పదం యొక్క మూల గ్రీకు పదం "గ్రహించుట" అని అర్థంచేసుకొనటం లేదా "మనస్సుతో" చూడడం అన్న అర్థాలను ఇస్తుంది. ఇది జీవితపు ఆచరణాత్మక విషయాలు. అవి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చెప్తుంది. ఇప్పటికీ మీ జీవితం పట్ల దేవునిచిత్తంలోనున్న కొన్ని విషయాలను తెలుసుకున్నారు. ఇప్పుడు దేవుని వాక్యాన్ని చదివి గ్రహించి అది మీ జీవితాన్ని ఎలా నడిపిస్తుందో తెలుసుకోవడం మీ కర్తవ్యం! అనేక మందికి దేవుని వాక్యంలోని సత్యాలు తెలుసు. అయితే కొద్ది మంది మాత్రమే అవి తమ జీవితంలోని నిర్ణయాలు ఎలా నడిపిస్తాయో గ్రహించి వాటిని గైకొంటారు.

నూతన క్రైస్తవునిగా సువార్త యొక్క సత్యాలు మీకు తెలుసు. వీటిని ఎరిగియుండడం వలన మీరు దేవుని ఆజ్ఞలకు లోబడియుంటారు. అప్పుడు మీ పాపములు ముంచబడడం ద్వారా కడగబడతాయి. వాక్యాన్ని చదువుతూనే యుండండి. తద్వారా మీ జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

## "ఆత్మ పూర్ణులై యుండుడి" (5:18-21)

మీ ప్రభావాన్ని కాపాడుకోవడంలో చివరిమెట్టు, క్రైస్తవునికి మరియు లోకస్థునికి మధ్యనున్న గొప్ప వ్యత్యాసాన్ని గుర్తించడం. ఈ రెండింటి మధ్యనున్న గొప్ప వ్యత్యాసాన్ని మీరు అర్థం చేసుకుంటే లోకస్థుల ప్రభావానికి గురికాకుండా మీరు జాగ్రత్త పడగలరు.

వాక్యములోని ఈ భాగం క్రైస్తవుడు దేవుని ఆత్మ చేత నింపబడియుండగా లోకస్థులు మద్యముతో నిండియుంటాడని తెలియజేస్తుంది. ఇందులో భారీ వ్యత్యాసం ఉండక పోవచ్చు. ఒకరు తన స్వార్థం కోసం శరీరక తృప్తిని ఎంచుకుంటే మరొకరు ఆత్మీయాశీర్వాదంలోని

ఆనందాన్ని ఎంచుకున్నారు. క్రైస్తవేతరుడు లోకంలోని అసంతోషానికి కట్టుబడి యుండగా, క్రైస్తవుడు ఆత్మ సంబంధ కీర్తనల ఆనందానికి కట్టుబడియున్నాడు. లోకస్థునికి "వ్యర్థమే" దొరుకుతుంది. ఎందుకంటే అతనికి తన మీద స్వాధీనం లేదు. కానీ క్రైస్తవునికి నిత్య ఆశీర్వాదము దొరుకుతుంది. ఎందుకంటే అతడు తననుతాను స్వాధీనపరుచుకున్నాడు.

లోకం పోకడలకు విషాదాంత శూన్యమే మిగులుతుంది. క్రైస్తవుడు మాత్రం తన హృదయాన్ని మేలుతో నింపుకుంటాడు. అతడు జ్ఞానమును ఎన్నుకొని దేవుని వాక్యానికి తగినట్లుగా మారతాడు. అతడు దేవునికి కృతజ్ఞత కలిగి, ఇతరులకు పరిచర్య చేస్తూ జీవించాలి. గర్వాన్ని పక్కనపెట్టి పరిచర్యలోని సంతృప్తి ఆనందాన్ని కలిగి క్రైస్తవుడు జీవించాలి.

తన నిర్ణయాల ద్వారా క్రైస్తవుడు తననుతాను ఉపేక్షించుకొని, క్రీస్తు మాదిరిని అనుసరిస్తాడు. ప్రతి దినము అతడు ఆనందాన్ని ఇచ్చే ఆశీర్వాదాలను పొందుకుంటాడు. ఆ ఆనందం ద్వారా ఇతరుల పట్ల దయా, కనికరము కలుగుతాయి. దేవుని ఆనందాన్ని ఇతరులకు పంచాలనుకున్నా వ్యక్తి జీవిత తీర్మానాలను జాగ్రత్తగా అధ్యయనం చేసి వాటి ద్వారా యితర క్రైస్తవులు చెడిపోకుండా కాపాడతాడు.

## ముగింపు విషయాలు

మీ చుట్టూనున్న ప్రజల మీద ఎంతో ప్రభావాన్ని మీరు చూపించగలరు. మీ తీర్మానాలు, అభిప్రాయాలు ఎంతో విలువైనవి, మీకు మీరు విశ్వాసులయ్యారని గమనిస్తున్న వారందరికి మీ భాష, వస్త్రధారణ, అభిరుచులు, పనులు భిన్నముగా కనబడాలి.

లోకానుసారముగా ఉండే కార్యాలయంలో పనిచేసే యవ్వన స్త్రీని గురించి నేను ఒకసారి విన్నాను. అక్కడ, దుర్భాషలు, కలహము, శాపాలు, అనైతిక సంభాషణలు ఉంటాయి. ఆ యువతి విశ్వాసి అయ్యింది. అప్పుడక్కడ పని చేయాలా వద్దా అని సంశయిస్తుంది, తనలోని మార్పును తన తోటివారు ఎలా చూస్తారన్న సంశయం ఆమెకుంది. ఆమె కున్న భయాలను తన తల్లితో పంచుకుంది. తరువాత సోమవారం, ఆమె ఆఫీసుకి వెళ్ళింది. పని తర్వాత ఇంటికి వెళ్ళింది "ఆఫీసులో ఎలా గడిచింది?" అని ఆమె తల్లి అడిగింది. అందుకామె – "అంతా బాగానే గడిచింది. ఎవ్వరూ నన్ను విశ్వాసి అని గుర్తించలేదు" అని అంది. వెలుగు మరియు ఉప్పుతో పోల్చబడిన క్రైస్తవుల వైఖరి ఇలాగుండకూడదు. వెలుగు మరియు ఉప్పు తామున్న ప్రాంతంలో గుర్తింపు తెచ్చుకోకుంటే అవి వ్యర్థమైనవే (మత్తయి 5:13-16).

క్రైస్తవునిగా, మీ చుట్టూనున్న లోకాన్ని నీవు ప్రభావితం చేయాలి. మీ ద్వారా పరలోకంలో కృపగలిగిన తండ్రియున్నాడని మీరాయన పిల్లలని ఇతరులు గుర్తించాలి. ప్రతి సందర్భంలోనూ మీరెంత జాగ్రత్తగా జీవిస్తున్నారు?

మీరు క్రీస్తు కోసం జీవించాలని తీర్మానించుకున్నారు కాబట్టి, మీరు మీ కళ్ళను, చెవులను, నాలుకను, చేతులను, కాళ్ళను జాగ్రత్తగా వినియోగించాలి. పైనున్న తండ్రి పై నుండి క్రిందకు ప్రేమతో చూస్తున్నాడు. మీరాయన వెలుగు పిల్లలుగా నడవాలని ఆయన కోరుతున్నాడు.